## అగాపే వృద్ధాశ్రమానికి ఫ్రిడ్జ్ వితరణ



యాడికి, అక్టోబర్ 6 (అనంతప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో దాతలు ఫ్రిడ్జ్ వితరణ ఇచ్చినట్లు ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ తెలిపారు. కొంతకాలం నుంచి ఫ్రిడ్జ్ కావాలని ఎదురు చూస్తున్న సమయంలో దాతలు ముందుకు వచ్చి 35 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఫ్రిడ్జ్ ఇవ్వడం జరిగిందని, అగాపే ఆశ్రమంలో కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు, పెరుగు నిల్వ చేసుకోవడానికి ఫ్రిడ్జ్ లేక ఎన్నోసార్లు పాడవడం ద్వారా ఇబ్బంది పడ్డామని, సొంతంగా తీసుకురావాలని అనుకున్నప్పటికీ ఆర్థికంగా ఇబ్బందిగా ఉండటం వలన తీసుకురాలేదని,ఇలాంటి సమయంలో దాతలు ముందుకు వచ్చి ఈ విధంగా మా ఆశ్రమానికి ఫ్రిడ్జ్ ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉన్నదని, ఫ్రిడ్జ్ ఇచ్చిన వారికి బత్తల ప్రసాద్ మరియు ఆశ్రమంలోని వృద్ధులు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డు పొందిన యాడికి గ్రామపంచాయతీ



యాడికి, అక్టోబర్ 6 (అనంతప్రభ)

అనంతపురంలో సోమవారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల కార్యక్రమములో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డు యాడికి గ్రామపంచాయతీ ఎంపికైనది. అనంతపురం ఎంపి అంబికా కృష్ణ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ చేతుల మీదుగా యాడికి సర్పంచ్ పందు అనురాధ, డిప్యూటీ ఎంపీడీవో ఇంచార్జ్ పంచాయతీ అధికారి శశికళ ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్నారు. యాడికి గ్రామపంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్ఓ ఏ మలోల, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు

## స్వచ్ఛ విలేజ్ గా కత్తిమానుపల్లి



యాడికి, అక్టోబర్ 6 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని కత్తిమానుపల్లి గ్రామం సుంకులమ్మ విలేజ్ ఆర్గనైజేషన్ కు స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్ జిల్లా అవార్డు పొందింది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఈ అవార్డును ఆర్గనైజేషన్ వారు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, యాడికి ఏపీఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, అక్టోబర్ 6 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. రాయలచెరువు గ్రామానికి చెందిన ఆర్.పి ఓబుల్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా అతని భార్య ఆర్ పి లలితమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు కీర్తిశేషులు ఆర్ పి ఓబుల్ రెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు




రాయదుర్గం, అక్టోబర్ 6 (అనంతప్రభ)

రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి,

ఈ సందర్భంగా రోగులకు బ్రెడ్లు, పండ్లు, పంపిణీ చేసి రామచంద్రారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు,

అనంతరం ఆస్పత్రి ఆవరణంలో జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర నాయుడు (నాని) సమక్షంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాయదుర్గం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అనేక సేవ కార్యక్రమాలు అందించి ప్రజల మన్ననలు పొందారన్నారు. భారతీయ జనతా పార్టీలో కాపు రామచంద్రారెడ్డి రాష్ట్ర ఉప అధ్యక్షుడిగా ఎన్నిక కావడం హర్ష నీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మున్సిపల్ కౌన్సిలర్లు డిష్ గోవిందు, పెద్ద వన్నూరప్ప, షబ్బీర్, బోర్వెల్ నాగిరెడ్డి మరియు బిజెపి నాయకులు ఆత్మనంద, హరిత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన తెదేపా కన్వీనర్ బోయ శ్రీనివాసులు



ఆత్మకూరు, అక్టోబర్ 6 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల స-ునీతమ్మ మీద మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండల కన్వీనర్ బోయ గంతు శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలోని తెదేపా కార్యాలయం నందు సోమవారం రోజున నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెదేపా నాయకులు మాట్లాడుతూ అయ్యా..! ప్రకాష్ రెడ్డి రాప్తాడు నియోజకవర్గంలో మీ తోపుదుర్తి సోదరులు గత వైసీపీ ప్రభుత్వంలో మీరు చేసిన దౌర్జన్యకాండ ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి, ఒక ఆత్మకూరు మండలంలోనే జగనన్న లేఅవుట్లలో మీ పార్టీకి చెందిన స్థానిక మీ అనుచరుగణం, జగనన్న లేఅవుట్ లోని ప్లాట్ లో నిరుపేదలకు అన్యాయం చేసి మీ పార్టీకి చెందినవారు ఒక్కొక్కరు ఒకటి రెండు ప్లాట్లు అక్రమంగా దోచుకున్నది మీ పార్టీ వాళ్లు కాదా .. అదే జగన్ లేఔట్లలోకి అక్రమంగా మట్టిని తరలించి అక్రమంగా ప్రజల సొమ్మును బిల్లులు రూపంలో పెట్టుకొని దండుకున్నది మీ పార్టీ వాళ్లు కాదా అని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ప్రశ్నించారు.మరి నువ్వు చేసిన అవినీతి మర్చిపోయావా ప్రకాష్ రెడ్డి? నీ అవినీతి వల్ల హౌసింగ్ అధికారులు సస్పెండ్ అవడం నిజం కాదా

## జీఎస్టీ తగ్గింపుపై అవగాహన





యాడికి, అక్టోబర్ 6 (అనంతప్రభ)

జీఎస్టీ తగ్గింపు పై యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శశికళ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం జిఎస్టి తగ్గింపుపై తహసిల్దార్ కార్యాలయం నుండి వెలుగు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మరియు శశికళ మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు ప్రజలకు ఎంతో అనుకూలమైనదని తెలిపారు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ తగ్గింపుపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వర్ రెడ్డి, ఏపిఎం చంద్రశేఖర్, దడియాల ఆది, నాగముణి రెడ్డి, తదితర టిడిపి నాయకులు, మండల కార్యాలయ సిబ్బంది రాఘవేంద్ర,హేమాద్రి, కార్తీక్, సచివాలయ సిబ్బంది ఇంద్రజ తదితర సచివాలయ అధికారులు పాల్గొన్నారు

## నేడే మహర్షి శ్రీ వాల్మీకిజయంతి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం కార్యక్రమాలు



రాయదుర్గం, అక్టోబర్ 6 (అనంతప్రభ)

రాయదుర్గం పట్టణం కోటలో మారెమ్మ దేవాలయం వద్ద నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. జయంతి వేడుకలు, కళ్యాణ మండపం ప్రారంభోత్సవం కు ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు గౌరవ మాన్యశ్రీ కాలవ శ్రీనివాసులు గారు, అనంతపురం పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారు, అనంతపురం పార్లమెంటు మాజీ సభ్యులు శ్రీ తలారి రంగయ్య గారు కార్యక్రమం కు హాజరవుతున్నారు. జయంతి వేడుకలు 9 గంటలకు రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్ లో ఉన్న శ్రీ చంద్రబాబు నాయుడు పార్కులోని భక్త కన్నప్పకు పూజలు అనంతరం జయంతి ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. శాంతినగర్ నుండి కోటలోని వాల్మీకి కళ్యాణ మండపం వరకు వాల్మీకి జయంతి ర్యాలీ నిర్వహించి 12.15 గంటలకు కళ్యాణ మండపం ప్రారంభోత్సవం ఎమ్మెల్యే, ఎంపీ, మాజీ ఎంపీ ల చేతల మీదుగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వాల్మీకి కళ్యాణ మండపం నిర్మాణం కు చేయూతనందించిన దాతలు, నియోజకవర్గంలోని వాల్మీకి బాంధవులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను. కార్యక్రమం అనంతరం భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది

## మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు



రాయదుర్గం, అక్టోబర్ 6 (అనంతప్రభ)

డి.హీరేహాళ్ ల్ మండల పరిధి హిర్దేహాళ్ తోట లోని వారి నివాసంలో రాయదుర్గం నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు మన అందరి ప్రియతమ నాయకుడు శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రాయదుర్గం నియోజక వర్గం వ్యాప్తంగా కాపు రామచంద్రారెడ్డి గారి, అభిమానులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు,పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ప్రియతమ నేత జన నాయకుడు శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారు తమ అభిమానుల మధ్యలో కేక్ కట్ చేసి ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పెరు పేరున పలకరించి స్వయంగా తానే అభిమానులకు విందు భోజనం వడ్డించి మీరు నా మీద పెట్టుకున్న రాయదుర్గం ప్రజల అభిమానాన్ని ఎప్పటికి మర్చిపోలేని ఆత్మీయ సంభంధం అని శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారు తెలిపారు. తమ అభిమానులకు ఏ కష్టంలో సుఖంలో ఏ సమయంలో కూడ మీకు అండగ ఉంటానని తమ అభిమానుల ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీమతి కాపు భారతి గారు,వారి కుటుంబ సభ్యులు మరియు నియోజకవర్గం నాయకులు అభిమానులు ఎం. వన్నురస్వామి గారు,యు.చంద్ర రెడ్డి గారు, ఈశ్వర రెడ్డి గారు, బోర్ వేల్ నాగిరెడ్డి,రాళ్ళ తిమ్మరెడ్డి గారు, కేశవ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,ఓబుళాపురం మల్లికార్జున,గొల్ల సురేష్, తిమ్మలాపురం బసవరాజు,,ధర్మేంద్ర గౌడ, కాపు మాధవ రెడ్డి, కల్యం సురేష్, కల్యం నాగరాజు, టౌన్ కౌన్సిలర్ల, ఎంపీటీసీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారి పైన చర్యలు తీసుకోవాలి



మడకశిర, అక్టోబర్ 6 (అనంతప్రభ)

చిత్తూరు జిల్లా ఎదురు కుప్పం మండలం దేవలంపేట ప్రధాన రోడ్డు లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వాళ్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పార్టీల అతీతంగా పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంతటి వారైనను వదిలిపెట్టకూడదని ఇలాంటి దుర్మార్గులను సమాజానికి చీడపురుగులని భవిష్యత్తులో ఇలాంటివి ఉన్నవృతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి పోలీసులకు ఎంతైనా ఉందని ప్రభుత్వము పోలీసులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఇలాంటివి జరగడానికి అవకాశం ఉండదని ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసులు కళ్ళు తెరిచి బాధ్యులైన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని మడకశిర తాలూకా ఎమ్మార్పి ఎస్ కమిటీ. టీ. అంజినప్పసీనియర్ నాయకులు హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు యూ యన్ శంకరప్ప. మడకశిర తాలూకా అధ్యక్షులు బి ఎన్ రామాంజనేయులు. మడకశిర తాలూకా ఉపాధ్యక్షులు.ఎన్ అంజి.. మడకశిర మండల అధ్యక్షులు టి చందు తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్థానిక శిశు గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయ సేవా అధికారి ఎన్.రాజశేఖర్




అనంతపురము, అక్టోబర్ 6 (అనంత ప్రభ)

అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు ఆదేశాలతో 06-10-2025 వ తేది సోమవారం రోజున జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ , అనంతపురం కార్యదర్శి ఎన్ .రాజశేఖర్ స్థానిక శిశు గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. బాలుని మరణం గురుంచి శిశు గృహమలో పనిచేస్తున్న వారిని విచారణ చేయడం జరిగింది. అక్కడి పిల్లల సంరక్షణ మరియు పిల్లలకు అందుతున్న సేవలు గురుంచి ఆరా తీశారు. బాలుని మరణం గురుంచి సుమోటుగా నమోదు చేసుకొని జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ , అనంతపురం కార్యదర్శి ఎన్.రాజశేఖర్ శిశు గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు

## వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ చాటిన కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి



కూడేరు, అక్టోబర్ 6 (అనంతప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పుష్పవతి అనంతపురం జిల్లాలో శనివారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా సా-ధయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో స్టేట్ కాంపిటీషన్,కి అర్హత సాధించినట్లు పాఠశాల పిడి అక్కులప్ప విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పుష్పవతి స్టేట్ కాంపిటీషన్ కి అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు అమ్మాయిని అభినందించారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై ప్రణాళిక ప్రక్రియ కార్యక్రమం



కూడేరు, అక్టోబర్ 6 (అనంతప్రభ)

రాబోయే ఆర్థిక సంవత్సరం 2026-27 లో ఉపాధి పనులు చేపట్టడం కొరకు "పనుల గుర్తింపు - ప్రణాళిక ప్రక్రియ" పై సోమవారం రోజున కూడేరు మండలంలోని ఇప్పెరు గ్రామపంచాయతీ నందు గ్రామ సభను ఎంపీడీవో శ్రీ కుళాయి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి పావని, సర్పంచ్ ఓబులేష్ , మరియు లోకల్ నాయకులు, అధికారులు ఏపీఓ పోలేరయ్య ఈసీ రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకురాలు శ్రీమతి కోమల, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు

## నూర్ భాషా ముస్లిం దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



తాడపత్రి, అక్టోబర్ 6 (అనంతప్రభ)

అనంతపురం జిల్లా తాడపత్రి నియోజవర్గం తాడపత్రి పట్టణంలో పుట్లూరు రోడ్డు టిటిడి కళ్యాణమండపం వద్ద నూర్ భాషా దూదేకుల సేవా సంఘం కార్యాలయంలో 05/10/2025 తేదీన ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమంలో పాల్గొన్నటువంటి

నూర్ భాషా దూదేకుల సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్

నూర్ భాషా దూదేకుల సేవా సంఘం ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ , గౌరవాధ్యక్షులు, గౌరవ సలహాదారులు, ఉపాధ్యక్షులు: మరియు కార్యనిర్వాహ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## పయ్యావుల కుటుంబానికి రైతన్నలు కృతజ్ఞతలు



ఉరవకొండ, అక్టోబర్ 6 (అనంతప్రభ)

విడపనకల్ మండలం పాల్తూరు గ్రామంలో గతంలో విద్యుత్ సబ్ స్టేషన్ నందు 5000 ట్రాన్స్ఫార్మర్ వల్ల అనేక ఓల్టేజ్ సమస్యల వలన చాలా నష్టం వాటిల్లిందని వాటిల్లిందని విడపనకల్ మండలం టిడిపి కన్వీనర్,బీడీ మారయ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ విషయాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి 5000 వోల్టేజ్ ట్రాన్స్ఫర్మర్ తీసేసి 8000 వోల్టేజ్ ట్రాన్స్ఫర్మర్ అమర్చడం జరిగిందన్నారు. దీంతో రైతన్నలకు కరెంటు సమస్య తీరుతుందన్నారు .